


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 146 గురువారం 29-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## హమాస్ గాజా చీఫ్ హతం

### మహ్మద్ సిన్వర్‌ను మా ఆర్మీ మట్టుబెట్టింది: ఇజ్రాయెల్



**టెల్ అవీవ్, మే 28:** హమాస్ గాజా చీఫ్ మహ్మద్ సిన్వర్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. మే 14న ఇజ్రాయెల్ బలగాలు గాజాలో జరిపిన వైమానిక దాడుల్లో సిన్వర్ మృతి చెందాడని కథనాలు వెలువడ్డాయి. ఖాన్ యూనిసలోని యూరోపియన్ ఆస్పత్రి కింది భాగంలో కమాండ్ సెంటర్‌లో ఉండగా సిన్వర్‌ను డ్రోన్ దాడితో హతమార్చినట్లు ఇజ్రాయెల్ బలగాలు తెలిపాయి. దీనికి సంబంధించి ఓ వీడియోను విడుదల చేశాయి. ఆస్పత్రి కింది భాగంలో సొరంగం ఉన్నట్లు వీడియోలో చూపారు. గతంలో ఇస్మాయిల్ హన్యా, మహ్మద్ డెయిఫ్, యాహ్యా సిన్వర్‌ను హతమార్చినట్లే తాజాగా మహ్మద్ సిన్వర్‌ను మట్టుబెట్టినట్లు నెతన్యాహు పార్లమెంట్‌లో ప్రకటించారు. 2023 దాడులకు సూత్రధారిగా భావించిన యాహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ గత ఏడాది హతమార్చింది. ఇప్పుడు ఆయన సోదరుడు మహ్మద్ సిన్వర్ కూడా మృతి చెందడంతో హమాసకు గాజాలో వెన్ను విరిగినట్లైంది.

**యెమన్‌లోని సనా విమానాశ్రయంపై ఇజ్రాయెల్ దాడి**

యెమన్‌లోని సనా విమానాశ్రయంపై తమ యుద్ధ విమానాలు దాడి చేశాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ బుధవారం వెల్లడించారు.

## కాళేశ్వరం కమిషన్‌కు ఏం చెబుదాం?


### హరీశ్‌రావుతో కేసీఆర్ మంతనాలు.. ఫామ్‌హౌస్‌లో 4గంటలపాటు సుదీర్ఘ చర్చ



**హైదరాబాద్, మే 28:** కాళేశ్వరం కమిషన్ ముందు జూన్ 5న విచారణకు హాజరు కావాలని నిర్ణయించుకున్న మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. అందుకు సంబంధించి తగిన సమాచారాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ మేరకు బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌసకు పిలిపించుకున్నారు. కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులు సహా పలు అంశాలపై ఉదయం 11.30 గంటల నుంచి సాయంత్రం 3.30 వరకు ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. భేటీలో ఈ ఇరువురితోపాటు మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కూడా ఉన్నారు. కాళేశ్వరం నిర్మాణం నుంచి మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలకు డ్యామేజీ అయ్యేవరకు జరిగిన పరిణామాలపై వారు మూడున్నర గంటలపాటు సమాలోచన చేసినట్లు తెలిసింది. ఎన్‌డీఎసఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఏం సూచించింది, బ్యారేజి కుంగడంపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తివివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా.. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిసింది. కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏంటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా వారిద్దరూ చర్చించినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నిర్మించిన ప్రాజెక్టులు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవాటికి సంబంధించిన సమాచారంపై కూడా కేసీఆర్, హరీశ్ మాట్లాడుకున్నట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు పునాది పడిన నాటినుంచి పూర్తయ్యేవరకు అన్ని వివరాలను హరీశ్‌తో భేటీలో కేసీఆర్ ప్రస్తావించినట్లు తెలిసింది. ప్రాజెక్టుకు సంబంధించిన ఫైళ్లపై ఏయే సందర్భంలో సంతకాలు పెట్టాల్సి వచ్చిందో.. ఆయా ఫైళ్ల వివరాలను సైతం కేసీఆర్ తెప్పించుకున్నట్లు తెలిసింది. కాగా, కమిషన్ ఎదుట సమాధానాలు చెప్పే క్రమంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంతోపాటు కమిషన్‌ను సైతం ఇరుకునపెట్టే విధంగా పలు అంశాలను కేసీఆర్ ప్రస్తావించనున్నట్లు సమాచారం. అందుకే పూర్తిస్థాయిలో కాళేశ్వరం ప్రాజెక్టు లెక్కలు, వివరాలపై అధ్యయనం చేసేందుకే హరీశ్‌తో భేటీ జరిగినట్లు తెలిసింది. హరీశ్‌రావు సైతం జూన్ 9న విచారణకు హాజరవుతున్నందున.. ఎవరెవరు ఏయే అంశాలు ప్రస్తావించాలో ఒక అంచనాకు వచ్చినట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలను తన లేఖతో ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత అంశంపైనా కేసీఆర్, హరీశ్ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. కవిత విషయంలో స్పందించవద్దని కేసీఆర్ ఇప్పటికే కేటీఆర్‌కు సూచనలు చేశారు. ప్రస్తుతం కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నందున కవిత అంశంలో పార్టీ నేతలు స్పందించకుండా చూసుకోవాలని హరీశ్‌కు, ప్రశాంత్‌రెడ్డికి కేసీఆర్ చెప్పినట్లు సమాచారం.

## మరోసారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

కడప, మే 28: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. టీడీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 30 ఏళ్ల నుంచి టీడీపీ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతు న్నారు. ప్రతి రెండేళ్లకోసారి టీడీపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా మహానాడులో చంద్రబాబును మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీ నాయకులు ఎన్నుకున్నారు. మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్ధతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు.

## ఓఎంసీ దోషులకు దక్కని ఊరట

### గాలి జనార్దన్ రెడ్డి తదితరుల బెయిల్ పిటిషన్లు

**హైదరాబాద్, మే 28:** ఓబులాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) కేసులో సీబీఐ కోర్టులో దోషులుగా తేలి ఏడేళ్ల జైలుశిక్ష పడిన మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి సహా ఇతరులకు బుధవారం హైకోర్టులో ఎలాంటి ఊరటా లభించలేదు. ఈ కేసులో సీబీఐ కోర్టు తీర్పును సస్పెండ్ చేసి మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరుతూ గాలి



జనార్దన్‌రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, వీడీ రాజగోపాల్, అలీఖాన్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఆ పిటిషన్లు గత వారం వెకేషన్ కోర్టు ఎదుట విచారణకు రాగా అత్యవసరం ఏమీలేదంటూ.. జస్టిస్ నందికొండ నర్సింగరావు విచారణను వాయిదా వేశారు. బుధవారం ఈ పిటిషన్లు జస్టిస్ కె.శరత్ విచారణ జాబితాలో తొలుత లిస్ట్ అయ్యాయి. అయితే, వ్యక్తిగత కారణాలతో ఈ పిటిషన్లను తాను వినలేనని (నాట్ బిఫోర్ మీ) అని ఆయన చెప్పారు. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వెకేషన్ కోర్టు సీనియర్ జడ్జి అయిన జస్టిస్ నగేశ్ భీమపాక దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడంతో ఆయన ఈ పిటిషన్లను జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణకు బదిలీ చేశారు.

## పంటలకు మద్దతు పెంచిన కేంద్రం

న్యూఢిల్లీ, మే 28: కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర ని పెంచుతూ ఆమోదం



తెలిపింది. పెంచిన రేట్లు 2025-26 మార్కెటింగ్ సీజన్‌కు వర్తిస్తాయని కేంద్రం ప్రకటించింది. దేశ సగటు ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రెట్లు ఎంఎస్‌పీని నిర్ణయిం చారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులకు న్యాయపరమైన పరిహారం పొందేలా చూసేందుకు ప్రభుత్వం ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీని పెంచడం జరిగిందని కేబినెట్ పేర్కొంది. అన్ని పంటలలో వలిసెలకు ఎక్కువ ఎంఎస్‌పీని పెంచారు. క్వింటాలుకు రూ. 820 కనీస మద్దతు ధర పెంచుతున్నట్లు ప్రకటించారు.

# ఒకే మాటపై ఉందాం!

## పథకాల అమలు, ఆర్థిక పరిస్థితులపై ఒకే నిర్ణయంతో ముందుకెళదాం

- మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి.. తన నివాసంలో విందు
- పీసీసీ, మంత్రివర్గ విస్తరణ, కవిత తదితర అంశాలపై చర్చ - రేపు ఢిల్లీకి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

**హైదరాబాద్, మే 28:** రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే కొత్త పథకాలు, తీసుకునే నిర్ణయాలతోపాటు ప్రస్తుత పథకాల అమలు విషయంలో ఒకే మాట, అభిప్రాయంపై ఉందామని మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం బుధవారం రాత్రి మంత్రులకు జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విందు ఇచ్చారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. విందులో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కూడా పాల్గొన్నారు. పలు కారణాలతో మంత్రి సీతక్క హాజరుకాలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన గత ఏడాదిన్నర కాలంలో.. మంత్రులకు సీఎం విందు ఇవ్వడం ఇదే మొదటిసారి. ఈ భేటీలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం కూర్పుపై ప్రధానంగా చర్చించినట్టు తెలిసింది. గురు, శుక్రవారాల్లో మంత్రులు జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో కూడా పలు సూచనలు చేసినట్టు సమాచారం. కొత్త పథకాల రూపకల్పన, ప్రస్తుత పథకాలు, జూన్ 2న ప్రారంభించబోయే రాజీవ్ యువ వికాసం పథకంపైనా సీఎం, మంత్రులు లోతుగా చర్చించారు. పథకాల అమలు, ఖర్చు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల విషయంలో అంతా ఒకేతాటిపై ఉంటూ, ఐకమత్యంగా ముందుకెళ్లాలని సీఎం రేవంత్ పేర్కొన్నట్టు సమాచారం. అదే సమయంలో మంత్రులు తమ శాఖలపై మరింత పట్టు సాధించాలని సూచించినట్టు తెలిసింది. విందు భేటీలో భాగంగా రాష్ట్ర రాజకీయాలపైనా మంత్రులతో సీఎం రేవంత్ చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పరిస్థితి, బీఆర్ఎస్, బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ముఖ్యంగా బీఆర్ఎసలో పరిణామాలపై పలువురు మంత్రులు మాట్లాడినట్టు సమాచారం. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ బహిర్గతమవడం, అందులోని అంశాలు, అమెరికా నుంచి వచ్చిన తరువాత కవిత చేసిన 'దేవుడు, దయ్యాల' వ్యాఖ్యలపై సీఎం, మంత్రులు చర్చించినట్టు తెలిసింది.

**రేపు ఢిల్లీకి సీఎం రేవంత్**

పీసీసీ కార్యవర్గం, మంత్రి వర్గ విస్తరణపై పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో మాట్లాడేందుకు సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ శుక్రవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ భేటీ అనంతరం పీసీసీ, మంత్రివర్గ కూర్పుపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని విందులో మంత్రులతో సీఎం పేర్కొన్నట్టు తెలిసింది. స్పష్టత వస్తే జూన్ మొదటివారంలో ఎప్పుడైనా.. ప్రకటిస్తారని తెలిపినట్టు సమాచారం. ఇక విందులో పాల్గొన్న మీనాక్షి నటరాజన్ కూడా పీసీసీ, మంత్రివర్గ కూర్పుపై పలు సూచనలు చేసినట్టు తెలిసింది. మంత్రులకు సీఎం ఇచ్చిన విందు రాత్రి 7.30గంటల నుంచి 12గంటల వరకు కొనసాగింది. అంతా ఒకేచోట, చాలా కాలం తరువాత కలవడంతో అన్ని అంశాలపై మాట్లాడుకున్నట్టు తెలిసింది. ఈ విందులో ఉన్న మంత్రులంతా ఫోన్లను స్విచాఫ్ చేసుకున్నారు. రాత్రి 12.20 గంటలకు ఓ మంత్రికి ఫోన్ చేసినా స్విచాఫ్ రావడం గమనార్హం.



## 3 రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు

హైదరాబాద్ : దేశ ప్రజలకు షాక్ ఇచ్చేలా వర్షాకాలం ఊహించని విధంగా ముందుగానే వచ్చేసింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇప్పటికే నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నేటి నుంచి రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈదురు గాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా అన్ని జిల్లాల్లో సాధారణం నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రేపు ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.



## చరిత్ర తెలియని నాయకన్.. మండిపడిన సీఎం

బెంగళూరు: ప్రముఖ నటుడు, రాజకీయనేత కమల్‌హాసన్ కన్నడ భాషపై ఇటీవల చేసిన వ్యాఖ్యలను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఖండించారు. కన్నడ భాషకు సుదీర్ఘమైన చరిత్ర ఉందని, కమల్‌హాసన్‌కు చరిత్ర గురించి తెలియదని అన్నారు. కమల్‌హాసన్ ఇటీవల చెన్నైలో జరిగిన 'థగ్ లైఫ్' చిత్రం ఆడియో విడుదల కార్యక్రమంలో మాట్లాడారు. కన్నడ భాష కూడా తమిళం నుంచే పుట్టిందని ఈ సందర్భంగా అన్నారు. ఆయన వ్యాఖ్యలు కన్నడ నాట దుమారం రేపాయి. దీనిపై సిద్ధరామయ్యను మీడియా బుధవారంనాడు ప్రశ్నించడంతో.. కన్నడ భాషకు సుసంపన్నమైన, పురాతన చరిత్ర ఉందన్నారు. 'పాపం.. కమల్‌కు ఆ విషయం తెలీదనుకుంటా' అంటూ చురకలు వేశారు. కమల్ వ్యాఖ్యలపై పలు కన్నడ సంస్థలు నిరసనలకు దిగాయి. బెళగవి, మైసూరు, హుబ్బళ్లి, బెంగళూరులో నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. కన్నడ భాషకు వేలాది సంవత్సరాల చరిత్ర ఉందని నిరసనకారులు పేర్కొంటూ కమల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# చిన్నారులను దీవించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



**తొలి సమయం మహబూబాబాద్ మే28:**
కురవి మండలంలోని అయ్యగారిపల్లి కందికొండ శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంట హరీష్- మమతల ముద్దుల కూతురు చిరంజీవ నిహారిక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మరియు కుమారుడు చిరంజీవి భార్గవ దోతికట్టు కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఆదినారాయణ, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, కురవి మండల అధ్యక్షులు మహేందర్ యాదవ్, నర్సింగ్ నరేష్, బుర్ర అయిలయ్య, మానుకోట జిల్లా నాయకులు తదితరులు పాల్గొని చిన్నారులను దీవించారు.

**కురవి వీరన్న దేవస్థానంలో ప్రత్యేక పూజలు**
ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ప్రఖ్యాత ప్రసిద్ధ కురవి వీరన్న దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్ హెచ్ ఆర్ సి. కురవి మండల అధ్యక్షులు తాడబోయిన మహేందర్ యాదవ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు
# ఆపదమిత్ర వాలంటీర్లు బాధ్యతతో సేవలు అందించాలి
### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**తొలి సమయం వరంగల్ మే 28**
హనుమకొండ : ఆపదమిత్ర వాలంటీర్లు ప్రకృతి విపత్తులు, ఆపద సమయాల్లో బాధ్యతతో తమ సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా మడికొండ శివారులోని దుర్గభాయి మహిళా శిశు వికాస కేంద్రం ప్రాంగణంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఏదైనా విపత్తులు, ఆపద సమయంలో ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లకుండా కాపాడేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య, ఆరోగ్య, మత్స్య, అగ్నిమాపక శాఖలను భాగస్వామ్యం చేస్తూ ఆ శాఖ ల అధికారులు సీపీఆర్ చేయడం, అగ్ని ప్రమాదాల నుండి కాపాడడం, వరదలు సంభవించినప్పుడు ఎలా రెస్క్యూ చేస్తారనే వివరాలను తెలియజేస్తారని అన్నారు. వాలంటీర్లు తమ చుట్టుపక్కల సంభవించే విపత్తులు, అగ్ని ప్రమాదాల సమాచారం అధికారులకు అందజేయాలన్నారు. తమ చుట్టుపక్కల సంభవించే విపత్తుల భారీ నుండి కాపాడేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, ఇతర ఆపద



సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా కాపాడేందుకు ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపద మిత్ర వాలంటీర్లకు 12రోజుల పాటు ప్రకృతి విపత్తు, ఆపద సమయాలలో ఏవిధంగా కాపాడవచ్చునే వివరాలను శిక్షణ కార్యక్రమం లో తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, మెప్మా కోర్డినేటర్ రజిత రాణి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ జయశ్రీ, తదితరులతో పాటు ఆపద మిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం ద్వారా లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేయాలి

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ**

**రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం**



**తొలి సమయం వరంగల్ మే 28**
రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసి పక్కాగా గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు.రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువత ను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని,ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.ప్రభుత్వము మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్ల తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు జరగాలని ఆర్థిక జిల్లా కలెక్టర్లు యూనిట్ గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో వయబుల్ కావాలని అన్నారు.ఈ సమావేశంలో జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇన్చార్జి అదనపు కలెక్టర్ లు వైవి గణేష్, మేన శ్రీను, ఈ డి ఎస్సి కార్పొరేషన్ బాలరాజు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర సంస్థాగత
# ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ను ప్రదీప్ రావు శాలువాతో సత్కరించారు

**తొలి సమయం వరంగల్ మే 28**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జిస్థాగత పర్యటనలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటిస్తున్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు నివాసంలో వారిని శాలువాతో సత్కరించిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు .వరంగల్ మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ రాజ్ కుమార్



# హనుమకొండలో విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన


**హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని ఆర్ అండ్ బి క్వార్టర్స్**

**స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**తొలి సమయం వరంగల్ మే 28**
హనుమకొండ: హనుమకొండ లో విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని పాత ఆర్ అండ్ బీ క్వార్టర్స్ భవన సముదాయం ఆవరణలో ప్రతిపాదిత 33/11కె వి సబ్ స్టేషన్ ఏర్పాటు కు ఆర్ అండ్ బీ, విద్యుత్, రెవెన్యూ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. స్థల విస్తీర్ణం, భవన వివరాలను ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్థలానికి సంబంధించిన మ్యాపును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, డీఈ సాంబరెడ్డి, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ రాజ్ కుమార్



**తొలి సమయం వరంగల్ మే 28**
మీసేవా కేంద్రాలు అధిక రుసుములు వసూలు చేయకూడదని ఈ జిల్లా మేనేజర్ రాజ్ కుమార్ తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ , ఖిలావరంగల్ మండలాల్లోని మీసేవా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి మీసేవా కేంద్రాల ద్వారా నిర్వహించేకార్యకలాపాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రాలుపారదర్శకంగా పని చేయాలని, మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి అధికంగా వసూళ్లకు,అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మీసేవా కేంద్రాలలో పౌరులకు స్పష్టంగా కనిపించేలా పౌర సేవల చార్ట్‌ను స్థానిక తహశీల్దార్, ఈ జిల్లా మేనేజర్, సంప్రదింపు వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని, అనధికార ప్రదేశాలలో మీసేవా కేంద్రాలను నడపవద్దని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మీసేవ కేంద్రాల నిర్వాహకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**



**తొలి సమయం వరంగల్ మే 28**
అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం రాశులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి రైతులను సూచించారు. బుధవారం రఘునాథ్ పల్లి మండలం, కుర్చపల్లి గ్రామంలోని ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం వద్ద నెలకొన్న ట్రాన్స్ పోర్ట్ వంటి పలు సమస్యలపై ఆరా తీశారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సకాలంలో ధ్యానం కొనుగోలును పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో %వీ=ూ, వీూణూ%, జిల్లా గ్రంథాలయ చైర్మన్ , ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగం

## చీకటి జీవితాల్లో వెలుగులు నింపేది చదువు ఒక్కటే



**తొలి సమయం వరంగల్ మే 28**

హైదరాబాద్ బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో ఏర్పాటుచేసిన గురుకుల అవార్డుల ప్రధాన ఉత్సవం కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారుహైదరాబాద్ సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులకు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చీకట్లు కమ్ముకున్న పేద బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేది చదువు ఒకటే అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగం అన్నారు. అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ టూ సొసైటీ ని ప్రతి ఒక్క విద్యార్థి పాటించాలన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరు తిరిగి సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేయాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోని విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా విద్యార్థులు నిలవాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. టాలెంట్ ఎవరి సొత్తు కాదని కష్ట పడి చదివితే ప్రతి ఒక్కరికి విజయం సాధ్యమవుతుంది అన్నారు. మట్టిలో మాణిక్యాల్లా చదువుల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. టార్గెట్ యాక్షన్ ప్లాన్ తోనే గమ్యానికి చేరుకోవాలని అన్నారు. దళిత బహుజన మేధావులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న అతిపెద్ద మహమ్మారి డ్రగ్స్ అన్నారు. ప్రస్తుత కాలంలో మాదకద్రవ్యాలు పాఠశాలల్లోకి ప్రవేశించాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మీ చుట్టూ ఉన్నవారు మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారిని అందులో నుంచి బయటపడే విధంగా విద్యార్థులు మీ వంతు సహాయం అందించాలన్నారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని అన్నారు.

# 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జీఓ విడుదల చేసిన ప్రభుత్వం

## సీఎం,డిప్యూటీ సీఎం రేవంత్,భట్టి చిత్ర పటాలకు క్షీరాభిషేకం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

**తొలి సమయం వరంగల్ మే 28**

పశ్చిమ విద్యా సిగలో మరో మైలురాయి దాటిందని,ఈ మహత్తర ఘట్టానికి 200 కోట్లతో జీఓ జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా మరియు నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి.ప్రధాన విద్యావ్యవస్థ పటిష్టంగా ఉన్న నగరంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం విద్యా హబ్ గా మారనున్నదని తెలిపారు.ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు విద్య అందించేందుకు 4000 కోట్లతో నిన్న 20 కొత్త ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తంచేశారు.హనుమకొండ చరిత్రలో ఇది సువర్ణ అధ్యాయం అని పేర్కొన్నారు.గతంలో జరగని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రజాప్రభుత్వంలో జరుగుతున్నాయని మెడికల్ హబ్ గా,ఎడ్యుకేషన్ హబ్ గా మరియు ఆధ్యాత్మిక నగరం గా అభివృద్ధి చెందుతున్నదని చరిత్రలో ఎన్నడూ జరగని భద్రఖాళి అమ్మవారి మాడవీధులు,చెరువు ప్రక్షాళన పనులు జరుగుతున్నాయని అన్నారు.నిన్న ఒక్కరోజే పశ్చిమ నియోజవర్గానికి మరో రెండు కీలక అభివృద్ధి జీఓ లను ప్రభుత్వం మంజూరు చేసిందని రానున్న రోజుల్లో మీడియా ముందుకు తీసుకువస్తానని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో భాగంగా నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న తరుణంలో కొన్ని చోట్ల ప్రజలకు కొద్దిపాటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారికి న్యాయం చేయాలని వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే. తెలిపారు.కొడిగుడ్డుమీదా ఈకలు పీకే పనిలో ప్రతిపక్ష నాయకులు ఉన్నారని చిన్న అంశాలను అభివృద్ధి ఆటంకులుగా ఉంటున్నారని మండిపడ్డారు.గతంలో మీ హయాంలో రహదారి చిరు వ్యాపారుల కోసం షట్టర్ ఏర్పాటు చేసి కేవలం మీ బినామీలకు ఇచ్చుకున్నది వాస్తవం కదా అని ప్రశ్నించారు.రోడ్డు వెడల్పు కార్యక్రమంలో నష్టపోతున్న చిరు వ్యాపారాలకు వేజ్ అండ్ నాన్వెజ్ కాంప్లెక్స్ లో అవకాశాలు కల్పిస్తానని మీడియా ముఖంగా భరోసా కల్పించారు.మీ రాజకీయ జీవితంలో



ప్రజలు 10 ఏళ్ళు పట్టం కడితే కనీస అభివృద్ధి చేయని మీరు నేడు ప్రజలకు మాకు అందలం ఎక్కిస్తే మేం చేస్తున్న అభివృద్ధికి ప్రశంసలు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ విమర్శలు,ఖండించడం లాంటివి చేయొద్దని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ఏ జిల్లాకు రాలేని నిధులను ఇక్కడకు తెచ్చుకుంటూ ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటున్నామని 15 నెలల్లో జరిగిన ప్రతి కార్యక్రమంపై క్యాలెండర్ విడుదల చేస్తానని మీకు చిత్తశుద్ధి ఉంటే చర్చికి సిద్ధమా అని సవాల్ విసిరారు.నా స్థాయి కాదు అని గతంలో ప్రగల్భాలు పలికిన నేతలారా ఇప్పుడు నేను ఎమ్మెల్యే గా ప్రజల సహకారంతో గెలిచి మీ పాలనలో కంటే ఎక్కువ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.అనంతరం స్థానిక నేతలతో కలిస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు.జిల్లా మహిళా అధ్యక్షులు శ్రీమతి బంక సరళ యాదవ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ,బ్లాక్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి,సంపత్ యాదవ్,అంబేద్కర్ రాజు మరియు కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,అధ్యక్షులు,అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ (tmries)

# జూనియర్ కాలేజీ ఇంగ్లీష్ మీడియం రంగ్‌షాయిపేట జగలోద్ది బాయ్స్-1

## వరంగల్‌లో ఉచిత అడ్మిషన్లు జరుగుతున్నాయి

**తొలి సమయం వరంగల్ మే 28**

సర్వర్ మొహియుద్దీన్ కౌన్సిలర్ tmries వరంగల్ బాయ్స్-1 సమాచారం ప్రకారం 2024, 25 విద్యా సంవత్సరానికి ప్రత్యక్ష ప్రవేశాలు కొనసాగుతున్నాయని ప్రిన్సిపాల్ బక్షపతిtmries వరంగల్ మాట్లాడుతూ. ముస్లిం మైనారిటీ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను 5, 6, 7, 8 తరగతులు మరియు 1వ సంవత్సరం ఇంటర్మీడియటÙ MPC, PMPC, BIPC లలో చేర్పించాలని ఆయన కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల ప్రిన్సిపాల్‌ను నేరుగా కలవడం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. 2024 సంవత్సరంలో, %ఎతీఱవం% బాయ్స్-1 జాకలొద్ది ఇంటర్మీడియట్




10వ తరగతిలో 100% ఫలితాలు మరియు 12వ తరగతిలో 100% ఫలితాలు సాధించింది. tmries స్కూల్ అనేది ఉచిత నాణ్యమైన విద్య, ఉచిత బోర్డింగ్, ఉచిత నోట్‌బుక్‌లు, ఉచిత పరీక్షలు, ఉచిత స్టేషనరీ, ఉచిత యూనిఫాంలు, సౌందర్య సాధనాలు మరియు ఉత్తమ ఆహారాన్ని అందించే జూనియర్ కళాశాల. ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అర్హత కలిగిన ఉపాధ్యాయులు మరియు ఉపన్యాసాలు అనుభవజ్ఞులైన ప్రధానోపాధ్యాయులచే పర్యవేక్షించబడతాయి. విద్యార్థులకు ఉన్నత-నాణ్యత విద్య మరియు నాణ్యమైన ఆంగ్ల విద్యను అందిస్తారు. ఆధునిక పరికరాలతో కూడిన అందమైన మరియు విలాసవంతమైన భవనం. ఉదయం మరియు సాయంత్రం విద్యార్థుల కోసం సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, స్టడీ మరియు రెమెడియల్ తరగతులు వంటి ఆధునిక మౌలిక సదుపాయాలు నిర్వహించబడతాయి. ఈ ఉచిత సౌకర్యాలన్నీ పేద ముస్లిం విద్యార్థులకు అందించబడతాయి. తమ పిల్లలకు మంచి ఆంగ్ల విద్యను అందించాలని ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులకు ఇది ఒక సువర్ణావకాశం. ఇక్కడ ఆంగ్ల విద్య మాత్రమే కాకుండా, ఉర్దూ, తెలుగు, హిందీ, మతం, అరబిక్ కూడా బోధిస్తారు మరియు ముస్లిం విద్యార్థుల కోసం ప్రార్థన గది ఉంది. %ఎతీఱవం% బాయ్స్-1 వరంగల్ స్కూల్ అండ్ కాలేజ్ ఏ కార్పొరేట్ లేదా ఇంటర్నేషనల్ స్కూల్ అండ్ కాలేజ్ కంటే తక్కువ కాదు. వైద్య సౌకర్యాలు విద్యార్థులపై నర్సింగ్ అధికారుల 24 గంటల పర్యవేక్షణ. విశాలమైన వసతి గృహ భోజనశాల. ఉత్తమ బహిరంగ ఆట స్థలం. అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఇది ముస్లిం విద్యార్థులకు అందించబడింది. %ఎతీఱవం% స్కూల్ అండ్ కాలేజీకి చెందిన షేక్ ఫిరోజ్ అనే బాలుడు అంతర్జాతీయ స్థాయిలో బంజారో కొండలను అధిరోహించి తన ప్రతిభను చూపించాడు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను చేర్పించాలని అభ్యర్థించారు మరియు ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా ఇక్కడ ఉచిత విద్యను అందిస్తున్నారు. ఉచిత మరియు నాణ్యమైన విద్యను ఏర్పాటు చేశారు. ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డను మంచి పాఠశాల లేదా కళాశాలలో చదివించాలని కలలు కంటారు, కానీ వారు భారీ డొనేషన్ ఫీజు చెల్లించలేరు. అద్భుతమైన ప్రతిభ ఉన్న పిల్లవాడు కానీ అతని కల కలగానే మిగిలిపోతుంది. కాబట్టి, విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డకు మంచి స్థానం లభించేలా చూసుకోవాలి. ఆర్థిక పరిస్థితి గురించి ఆందోళన చెందుతున్న విద్యార్థులకు ఇది ఉత్తమ అవకాశం. ఈ పాఠశాల మరియు కళాశాల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని మీ పిల్లలను టెంప్రెస్ స్కూల్ బాయ్స్ మరియు రింగల్ కాలేజీలో చేర్పించండి. మీ పిల్లల భవిష్యత్తును ప్రకాశవంతం చేయండి. మరిన్ని వివరాలకు మొబైల్ నంబర్, 99489442897044 9236, 9505299054

## నూతన తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీయుడబ్ల్యూజే నాయకులు



**తొలిసమయం కొత్తగూడ మే 28**

మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కె రాజు ను టీయుడబ్ల్యూజే (ఐజేయూ) మండల నాయకులు బుధువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షులు షేక్ సల్మాన్ ఆధ్వర్యంలో నూతన తహసిల్దార్ ను ఆయన చాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఐజేయూ జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్,మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, గంగిషెట్టి రాకేష్ వర్మ, ఈక నరేష్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజు కుమార్, దేసు వెంకన్న,ఏజాజ్ అలీ అశోక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి కుంట్ల కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యంతో రైతులు రోడ్డుపై ధర్నా



**తొలి సమయం దంతాలపల్లి మే 28**

దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామంలో సూర్యాపేట మెయిన్ రోడ్డు పై రైతులు ధాన్యం బస్తాలతో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 55 రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకు వచ్చామని, కొనుగోలు కేంద్ర నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లనే ధాన్యం తడిసిందని,మామూళ్లు ఇచ్చిన వారికే కాంటాలు నిర్వహిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. నిర్వాహకులు తమ ఇష్టానుసారం వ్యవహరించడం వల్ల మా ధాన్యం తడిసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ,తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారని,తక్షణమే స్పందించి సంబంధిత అధికారులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేశారు.రైతులు ధర్నా చేస్తున్న క్రమంలో ఓ నాయకుడు వచ్చి మిమ్మల్ని ధర్నా చేయమని ఎవరు అన్నారని బెదిరిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సదరు అధికార పార్టీ నాయకునికి కొనుగోలు నిర్వాహకులకు ఉన్న ముడుపుల లోపాయకారి ఒప్పందంతో రైతులకు అన్యాయం జరుగుతుందని ఇప్పటికైన రైతులకు న్యాయం చేయాలని ధర్నా చేయడంతో బారీగా వాహనాలు నిలిచి ట్రాఫిక్ జామ్ అయ్యింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పోలీసులు తహసిల్దారుతో చరవాణిలో మాట్లాడి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అడగడంతో హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఆరుకాలం కష్టపడి ధాన్యాన్ని పండిస్తే కొనుగోలు చేసే నాథుడే లేడని రైతులు ఆందోళన చెందుతున్నారు ఇంకా ఎన్నిరోజులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాయాలని రైతులు పోలీసుల, అధికారుల కాళ్ళు మొక్కడం కలచివేసింది.దర్నాలో చల్ల గోవిందు కోడి వెంకన్న జటంగి రామచంద్రు మంగి రామ్మూర్తి ఏరుకొండ ప్రశాంత్ గంధసిరి లక్ష్మణ్ కారుపోతుల సోమయ్య,దుండి శీను,తండా రామస్వామి,పాలకుర్తి బాబు,వెంకన్న,సోమలింగం బిక్షం,లక్ష్మయ్య ,సోమయ్య,వెంకన్న,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో భారీ వర్షాలు

-వాగులు పొంగిపొర్లి గ్రామాలు జలమయం

-మొండ్రాయిగూడెం బ్రిడ్జి గుత్తదారికి పది లక్షల వరకు సామాగ్రి నష్టం

**తొలిసమయం కొత్తగూడ మే 28**



ఏజెన్సీ ప్రాంతాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి.మంగళ వారం రాత్రి నుంచి కురిసిన వర్షానికి వాగులు, చెరువులు పొంగిపొర్లాయి. వీటి కారణంగా కాళ్లు మోపలేని స్థితిలో గ్రామాలు జలకళను సంతరించుకున్నాయి.కొత్తగూడ మండలంలోని పలు లోతట్టు గ్రామాలు పూర్తిగా జలమయం అయ్యాయి. గ్రామాలకు వెళ్లే రహదారులపై నీరు పొంగిపొర్లడంతో ప్రజా రవాణా పూర్తిగా స్థంభించింది. మొండ్రాయిగూడెం వాగుపై నిర్మించాల్సిన బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.5.70 కోట్ల నిధులతో మంజూరు చేసిన ఈ బ్రిడ్జి నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదు.ప్రస్తుతం నిర్మాణ పనులు సగానికి చేరిన సమయంలో భారీ వర్షం కారణంగా వాగులో ప్రవహించిన వరద నీరు పనులను పూర్తిగా ధ్వంసం చేసింది. దీనితో పాటు అక్కడ ఉన్న సిమెంట్, ఇసుక వంటి నిర్మాణ సామాగ్రి వరదలో కొట్టుకుపోయాయి. ఈ ఘటనలో గుత్తేదారునికి దాదాపు రూ.10 లక్షల నష్టం వాటిల్లినట్టు కాంట్రాక్టర్ లావణ్య వెంకన్న తెలిపారు.

## గిరిజన రైతుపై అటవీశాఖ అధికారి దాడి

**బాధితుడికి న్యాయం కల్పించాలని 'తుడుండెబ్బ' డిమాండ్**



**తొలిసమయం కొత్తగూడ మే 28**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముస్మి గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన రైతు అయిలబోయిన కాంతారావు తన స్వంత భూమిలో సాగు చేసుకుంటుండగా, అటవీశాఖ అధికారి రాజేష్ అక్రమంగా ఇంటి పై దాడి చేసి చిత్ర హింసలకు గురిచేసి ఒప్పుకోవాలని బలవంతం చేసిన సెక్షన్ అధికారి రాజేష్ ను వెంటనే సస్పెండ్ చేయాలని 'తుడుండెబ్బ' రాష్ట్ర సంస్కృతిక ప్రధాన కార్యదర్శి అగబోయిన రవి మరియు బాధితుడు ఐలబోయిన కాంతారావు తీవ్రంగా కండించారు.మంగళవారం రాత్రి సమయంలో కాంతారావు ఇంటిపై దాడి చేసిన రాజేష్, అతడిని ఆటోలో ఎక్కించుకొని కార్యాలయానికి తరలించి మానసిక, శారీరక హింసలకు గురి చేసినట్లు బాధితుడు వివరించాడు. చెట్లను నరికి అడవిని ధ్వంసం చేసినట్లు ఒప్పుకోవాలని బలవంతంగా ఒత్తిడి చేయడంతో పాటు వీడియోలు తీసి దౌర్జన్యంగా ఒప్పించారని ఆయన ఆరోపించారు. బాధితుడికి న్యాయం చేయాలని, ఈ ఘటనపై బాధ్యత వహించే అధికారి రాజేష్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు.

## తెలుగు వెలుగు, తెలుగు జాతికి స్ఫూర్తి ఎన్టీఆర్: ఎంఎస్ఎన్ రెడ్డి

**(అనపర్తి):**

తెలుగు వెలుగు, తెలుగుజాతికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని,యుగ పురుషుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పెదపూడి ఇంచార్జ్ ఎంపీడీవో ఎమ్ సత్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో పలువురు అధికారులు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి శ్రీనివాసరావు, మండల ఇంజనీరింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, బెనర్జీ,బొడ్డు రామకృష్ణ, ఏపీవో సత్యనారాయణ, పంచాయతీ ఈవో లక్ష్మమ్మ (దోమాడ) తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించిన మనోజ్ రెడ్డి

**(అనపర్తి):**

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా అనపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి నివాళులు అర్పించారు.కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న మనోజ్ రెడ్డి నియోజకవర్గ టిడిపి శ్రేణులతో కలిసి బుధవారం ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ టిడిపి నేతలు కర్రి వెంకటరామారెడ్డి, సత్తి దేవదాన రెడ్డి, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి,జుత్తుక కృష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహానాడులో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులుకు ప్రాధాన్యత

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న తెలుగుదేశం మహానాడు కార్యక్రమంలో ప్రధాన్యత లభించింది. తెలుగుదేశం అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు మంత్రి లోకేష్ బాబు ఇరువురి మధ్య ఆయనకు స్థానాన్ని కేటాయించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం నుండి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలుకు అత్యధిక ప్రాధాన్యతను అధిష్టానం కల్పించడం విశేషం. పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోవైపు నారా లోకేష్ బాబు ఇరువురు మధ్య కూర్చోవడంతో అనేక చలోక్తులతో ఆనందాల మధ్య సాగిన మహానాడులో తెలంగాణ నుండి హాజరైన మాజీ ఎమ్మెల్యే బక్కని రాజకీయంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**(ఏర్గట్ల, మండలం):** నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం బట్టా పూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలే శ్రీనివాస్, షేక్ కరీం లబ్ది దారులతో కలిసి బుధవారం భూమి పూజ నిర్వహించి, ముగ్గు పోసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనా ప్రతి ఒక్కరు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్, గంగాధర్,తదితరులు, పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘము నూతన భవనాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూర్ మండలం ఇనుల్ నర్వ గ్రామంలో ముదిరాజ్ సంఘము నూతన భవనాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హరినాద్ రెడ్డి, ఆగిర్ రవి కుమార్ గుప్తా, ఆగిర్ శేఖర్ గుప్తా, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సంక్షేమ లక్ష్యం రాజీవ్ యువ వికాసం





**తొలి సమయం, మహబూబాబాద్ మే 28:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,లి లతో కలిసి హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ,యువకుల ఆర్థిక అభివృద్ధి,ఉపాధి కల్పన సంక్షేమ కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం రాజీవ్ యువ వికాసం అని ఇప్పటికే ప్రభుత్వం సూచించిన ప్రకారం క్షేత్రస్థాయిలో సర్వే చేసి వెరిఫికేషన్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, మొదటి విడుతలో 50 వేల నుండి 1 లక్ష రూపాయల వరకు, సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, అట్టి ప్రొసీడింగ్స్ కాపీలు జూన్ 2 నుండి 9 వరకు అందచేయుటకు యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు,రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నుండి ప్రారంభమై సెప్టెంబర్ వరకు ఐదు విడతల్లో సుమారు 6250, కోట్ల నిధులతో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పన కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు, రాష్ట్రంలో నిరుద్యోగం రూపుమాపడానికి ప్రభుత్వ చిత్తశుద్ధితో ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని అన్నారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు ఎం.నరసింహస్వామి, శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, పాల్గొన్నారు.

# కల్వర్ట్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్

**వర్షాలు తగ్గిన వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారునికి ఆదేశాలు**

**ధాన్యం నిల్వలు భద్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి**

**తహశీల్దార్ కె రాజు**





**తొలిసమయం కొత్తగూడ మే28**

మండలంలోని మొండ్రాయిగూడ గ్రామంలోని నుతనంగా నిర్మాణంలో ఉన్న కల్వర్ట్ బ్రిడ్జిఇటీవల రాత్రి కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న కల్వర్టు మరియు గుండెంపెల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడ తహశీల్దార్ రాజు సందర్శించి పరిశీలించారు.ఈ నేపథ్యంలోజరిగిన నష్టాన్ని సమీక్షించారు. వర్షపు నీరు భారీగా ప్రవహించచడంతో నిర్మాణ పనులకు అంతరాయం కలిగినట్లు ప్రాథమిక అంచనాలు వేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రాజు మాట్లాడుతూ..వర్షాలు తగ్గిన వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారునికి ఆదేశించారు. బ్రిడ్జి పనుల అడ్డంకులకు కారణమైన వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి సంబంధిత నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు.అకాల వర్షాల కారణంగా ధాన్యం కేంద్రాన్ని పరిశీలించి ధాన్యం నిల్వలు భద్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇంచార్జ్కు సూచించారు.అకాల వర్షాలను ఎవ్వరూ ఆపలేరు, రైతులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిచి పోకుండా భద్రత చర్యలు తీసుకోవాలి అని తెలిపారు.వర్షాల కారణంగా నిండిపోయిన వాగులు, వంకల వద్దకు ప్రజలు వెళ్లరాదని, తమ ప్రాణాలను ప్రమాదంలో పడేయొద్దని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఐ పరమేష్, గ్రామ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు అప్రమత్తం ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య - వాగులను,బ్రిడ్జ్ లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది**



**తొలిసమయం కొత్తగూడ మే 28**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులువజ్జ సారయ్య ఆధ్వర్యంలో కొత్తగూడ మండలంలోని మంగళవారం రోజు కురిసిన భారీ వర్షలకు ఉప్పొంగిన వాగులను మరియు బ్రిడ్జ్ లను పరిశీలించారు.. రానున్న నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కనుక ప్రజలు అకాల వర్షాల పట్ల మండల రైతులు ప్రజలు అప్రమత్తం ఉండాలనీ వ్యవసాయదారులు పశువుల కాపరులు మండల ప్రజలు వాతావరణ సూచనలు పాటించాలని మెరుపులతో కూడిన పిడుగులు పడే అవకాశం ఉంది కనుక ప్రజలు ఎవరు అత్యవసరమైతే తప్ప ఎవరు బయటికి రాకూడదు అని వర్షం వచ్చినప్పుడు చెట్ల కింద కరెంటు స్తంభాల కింద ఉండరాదని అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మండల అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని..అని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు మండల ముఖ్య నాయకులు వారి వారి గ్రామాలలోశిథిలావస్థలో ఉన్న గృహలను గుర్తించి ప్రజలను సురక్షతమైన ప్రదేశాల తరలించే. బాధ్యత తీసుకోవాలని వజ్జ సారయ్య పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూపుసింగ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, ఓబీసీ జనరల్ సెక్రటరీ వల్లెపు రంజిత్, మండల యువజన అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు చొప్పరి కుమార్, అశోక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, వేణు,వాసం అజయ్,తదితరులు పాల్గొన్నారు.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101